క్లుప్తంగా

ఎడపల్లి పీఎస్ తనిఖీ



ఎడపల్లి: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను బోధన్ డివిజన్ ఏసీపీ పి శ్రీనివాస్ సోమవారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. కొత్తగా విధుల్లో చేరిన సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని సూచించారు. బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, సిబ్బంది ఉన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

నవీపేట: బ్యాంకు రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సమాఖ్య సమావేశంలో మాట్లాడారు. ఈ ఏడాది రూ. 67 కోట్లకు పైగా రుణాలివ్వాలని లక్ష్యం పెట్టుకోగా ఈపాటికే లక్ష్యాన్ని పూర్తి చేశామన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే సకాలంలో పూర్తి చేయాలి

రుద్రూర్: ఇందిరమ్మ ఇళ్ల సర్వే సకాలంలో పూర్తి చేయాలని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ సిబ్బందిని ఆదేశించారు. కోటగిరి మండలం ఎత్తొండలో సోమవారం పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు ఇస్తున్న పాలు, గ్రుడ్లు, వండి పెడుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. అనంతరం గ్రామంలో చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించి సూచనలు చేశారు. జీపీ సిబ్బంది ఉన్నారు.

రూ.2,33,665 విద్యుత్ బిల్లుల చెల్లింపు



పెర్కిట్: ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ గ్రామానికి చెందిన రైతులు సోమవారం వ్యవసాయ విద్యుత్ బిల్లులను ఒకే రోజు చెల్లించి ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో 614 బోరు బావుల రూ.360 చొప్పున రూ.2,33,665 రైతులు చెల్లించారు. కార్యక్రమంలో లైన్‌మన్ ఎండీ యూసుఫ్, లైన్ ఇన్‌స్పెక్టర్ బాపురావు, అంకాపూర్ సాయిరెడ్డి, చిన్నారెడ్డి, సయ్యద్ ముజీ, ముస్కు రమేశ్‌రెడ్డి, బిల్ కలెక్టర్లు శద్రాక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు సన్మానం

బోధన్: బోధన్ కోర్టుకు ఇటీవల నూతనంగా నియామకమైన ప్రభుత్వ న్యాయవాదులను సోమవారం పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వర్‌రావు, న్యాయవాదులు వీఆర్ దేశాయ్, హన్మంతరావు, అడ్లూరి శ్రీనివాస్, సుధాకర్, బానోత్ రమేశ్, శంకర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంప్ సీజ్

రుద్రూర్: పొతంగల్ మండలంలోని మంజీరా నది నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు బోధన్ సబ్ కలెక్టర్ ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం సత్ఫలితాలను ఇస్తోంది. బృందం సభ్యులు రాత్రి 9 నుంచి ఉదయం ఆరు గంటల వరకు మంజీరా పరివాహక ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించడం వల్ల ఇసుక అక్రమార్కులకు మింగుడు పడడం లేదు. దీంతో ఇసుక డంపులు ఏర్పాటు చేసి అక్రమంగా తరలించేయత్నంలో ఉన్నారు. ఇసుక డంప్‌ను ఆదివారం రాత్రి పెట్రోలింగ్ ప్రత్యేక బృందం గుర్తించి సీజ్ చేశారు. ఈ డంప్ ఇసుక సుమారు 50 ట్రాక్టర్ టిప్పుల వరకు ఉంటుందని పొతంగల్ తహసీల్దార్ మల్లయ్య వెల్లడించారు. ఈ ఇసుకను ప్రభుత్వ పనుల కోసం అనుమతులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

మాక్లూర్: పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం నాయకుడు కొండ గంగాధర్ డిమాండ్ చేశారు. మండలంలోని దాస్‌నగర్ చౌరస్తాలో అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. నాయకులు ఆర్ సుదర్శన్, డి నరసింహులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం మూతపడిన ఎన్డీఎస్ఎల్ పునరుద్ధరణకు కార్యచరణ పూనుకోవాలని బోధన్ ఎన్డీఎస్ఎల్ కార్మిక నాయకుడు నాగేశ్వర్‌రావు అన్నారు. ఫ్యాక్టరీ కార్మికుడు అర్షద్ అహ్మద్ రిటైర్మెంట్ పొందిన సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంలోని షుగర్ ఫ్యాక్టరీ గేటు ఎదుట ఆయనను కార్మికులు సన్మానించారు. రిటైర్మెంట్ పొందిన కార్మికులు, ఉద్యోగులకు యాజమాన్యం సన్మానించే ఆనవాయితీ ఉండేదని, ఇప్పుడు ప్రైవేట్ యాజమాన్యం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పలువురు కార్మికులు పాల్గొన్నారు.

గేటు పడితే గంట ఆగాల్సిందే

- బోధన్ రైల్వే గేటు వద్ద ప్రయాణికుల నిత్య నరకం
- ఇరువైపులా నిలిచిపోతున్న వందలాది వాహనాలు
- పట్టించుకోని అధికారులు
- సాయిల్ టెస్ట్ జరిగినా ముందుకు సాగని ఆర్వోబీ పనులు



బోధన్‌లోని రైల్వే గేట్ వద్ద నిలిచిన వాహనాలు

బోధన్‌టౌన్: ఆ రైల్వే గేటు పడిందో ఇక అంతే.. సుమారు అరగంట నుంచి గంట వరకు వేచి ఉండాల్సిందే. అలాగని వేరే మార్గం ఉండదు. పోనీ వెనక్కి తిరిగి వెళ్దామంటే వందల సంఖ్యలో వాహనాలు బారులు తీరుతాయి. ముందుకు వెళ్లలేం. వెనక్కి పోలేం. అక్కడే గంటల తరబడి ఉండిపోవాల్సిందే. ఇదీ బోధన్‌లోని గాంధీపార్కులో ఉన్న రైల్వే గేటు వద్ద పరిస్థితి.

బోధన్ మున్సిపల్‌లోని మెజార్టీ వార్డులు, ప్రధాన విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టుతో పాటు బస్టాండులు.. ఇలా అన్నీ గేటుకు ఇరువైపులా విస్తరించి ఉన్నాయి. దీంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. రోజుకు సుమారు 20కు పైగా స్కూల్ బస్సులు, వందలాది మంది విద్యార్థులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఉదయం, సాయంత్రం పూట గేటుపడితే విద్యార్థులతో పాటు ఉద్యోగులు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అంబులెన్స్‌లు సైతం ఈ ట్రాఫిక్‌లో ఇరుకున్న ఘటనలు నెలకొన్నాయి.

రెండేళ్లుగా ఎదురుచూపు

బోధన్-బాన్సువాడ ప్రధాన రహదారిలో ఉన్న రైల్వే గేటు నుంచి నిత్యం పెద్దపల్లి-బోధన్ ప్యాసింజర్, మహబూబ్‌నగర్-బోధన్ ప్యాసింజర్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌తో పాటు వ్యాగర్ రైలు వస్తు పోతుంటాయి. ఈ రైళ్ల రాకపోకలు సాగించినప్పుడు రైల్వేగేట్ పడడంతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. ప్రయాణికులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో ప్రజల సమస్యలను గుర్తించిన రైల్వే శాఖ ఈ మార్గంలో ఆర్వోబీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. గత రెండేళ్ల క్రితం ఆర్వోబీ నిర్మాణానికి రూ. 90 లక్షల నిధులు మంజూరైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బ్రిడ్జి నిర్మాణం కోసం సాయిల్ (భూపరీక్షలు) సైతం చేశారు. కానీ నిర్మాణ పనులు కార్యరూపం దాల్చలేదు. దీంతో గత రెండేళ్లుగా ఆర్వోబీ పనులు ఎప్పుడు చేపడుతారో అని ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ఎంపీలకు విన్నవించినా..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో ఎంపీ మధుయాష్కికి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మాజీ ఎంపీ కల్వకుంట్ల కవితకు, ప్రస్తుత ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులకు స్థానికులు ఆర్వోబీ నిర్మాణ పనులు చేపట్టాలని విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.

ఇకనైనా ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు స్పందించి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మించాలి



రైల్వేగేట్ పడితే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజా ప్రతినిధులు స్పందించి రైల్వే గేట్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. ఏళ్లుగా ప్రజలు కష్టాలు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. – కలీం, బోధన్

ఇబ్బందులు పడుతున్నాం



పట్టణంలోని రైల్వే గేట్‌తో ఇబ్బందులు పడుతున్నాం. రైల్వేగేట్ పడిన ప్రతిసారి గంట పాటు ట్రాఫిక్‌లోనే ఇరుకుంటున్నాం. మరో దారి లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు ప్రత్యామ్నాయ దారిని ఏర్పాటు చేయాలి. – మీసాల నగేశ్, డిగ్రీ విద్యార్థి

ఘనంగా రైతు దినోత్సవం



నందిపేటలో వరినారును పరిశీలిస్తున్న విద్యార్థులు



అంకాపూర్‌లో రైతులను సన్మానిస్తున్న మార గంగారెడ్డి



పడగల్‌లో రైతులను సన్మానిస్తున్న సభ్యులు

పెర్కిట్/ నందిపేట్/ వేల్పూర్/ నవీపేట: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో సోమవారం గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గ్రామానికి చెందిన 30 మంది రైతులను ఘనంగా సన్మానించారు. నందిపేట మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాల్లోకి వెళ్లి పంటల సాగు చేసే విధానాన్ని తెలుసుకున్నారు. వేల్పూర్ మండలం పడగల్‌లో ఆదర్శ రైతులను లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ సభ్యులు ఘనంగా సన్మానించారు. నవీపేట మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు పొలం బాట పట్టారు. నారుమళ్లను పరిశీలించి వరి నాట్లు వేశారు. ఆదర్శ రైతులను సన్మానించారు.

పీవీ సేవలు మరువలేనివి



నందిపేట్/ పెర్కిట్: మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు వర్ధంతి సభను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబాగౌడ్, నాయకులు పాల్గొన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో గంగాదేవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీవీ నర్సింహారావు వర్ధంతి నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి గ్రామంలోని సదానంద్‌రెడ్డి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంకాపూర్ మాజీ సర్పంచ్ జీ రాజన్న పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



పెర్కిట్: ఆలూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో, పాఠశాల హెచ్‌ఎం ఎం నరేందర్ సోమవారం తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఈ నెల 27 నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో సుప్రియ, హన్మకొండలో 27 నుంచి నిర్వహించే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో రాణి పాల్గొననుంది. విద్యార్థులను, పీడీ రాజేశ్‌ను హెచ్‌ఎం అభినందించారు.

రెంజల్‌లో..



రెంజల్: సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు రెంజల్ ఆదర్శ పాఠశాల, కళాశాలకు చెందిన బాలికలు ఎంపికైనట్లు పీడీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను ఉపాధ్యాయ బృందం అభినందన సమావేశం నిర్వహించింది. ఇంటర్ చదువుతున్న వైష్ణవి, పదవ తరగతి చదువుతున్న మాలతిలు జిల్లా స్థాయి పోటీల్లో చక్కని ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో నిర్వహించే నెట్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రవీణ్ పేర్కొన్నారు.

కోనసముందర్‌లో..



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పి సాహిత్య రాష్ట్ర స్థాయి సీఎం కప్ నెట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు పీడీ రమేశ్‌గౌడ్ తెలిపారు. ఈనెల 30, 31, జనవరి 1, 2 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరఫున పాల్గొంటుందని వెల్లడించారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాహిత్యను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

సంక్షిప్తం

నాణ్యమైన భోజనం అందించాలి

రెంజల్: నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్ సిబ్బందికి సూచించారు. సోమవారం రెంజల్‌లోని ఆదర్శ పాఠశాలను పరిశీలించారు. బియ్యం నిల్వలను పరిశీలించారు. పాఠశాలలో నిర్వహించిన గణిత శాస్త్ర విజ్ఞాన సదస్సులో పాల్గొని విద్యార్థుల ప్రతిభను చూసి అభినందించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయన వెంట హెచ్‌ఎం, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మోర్తాడ్: ఏర్గట్ల మండలంలోని దోంచందలో అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం భూమిపూజ నిర్వహించారు. గోనెరెడ్డి కాపు సంఘానికి రూ.10లక్షలు, మాల సంఘానికి రూ.4లక్షలు, మాదిగ సంఘానికి రూ.4లక్షలు మంజూరు కాగా పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మైనారిటీ కళాశాల తనిఖీ

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను మండల ప్రత్యేకాధికారి ఎంపీఏ అలీం, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ మహమ్మద్ ముబీన్, సిబ్బంది ఉన్నారు.

శ్రీవేదలో ఫుడ్‌ఫెస్టివల్

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను ఎస్సై సందీప్ ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాల ప్రదర్శనలను పరిశీలించారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెళ్ల రవికుమార్, ప్రిన్సిపాల్ అక్షర, ఉపాధ్యాయులు నిర్మల, రేష్మా బేగం, షామిలి, చంద్రకళ, నఫీస్, సాయి పవన్, సాయిరాం, గంగాసాగరి, నందిని, సంధ్య, రమ్య, శ్రీలత, ప్రవళిక, సంగీత తదితరులు పాల్గొన్నారు.

వేడుకలకు ముస్తాబైన చర్చిలు

వేల్పూర్: మండలంలోని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబయ్యాయి. పడగల్, వేల్పూర్ గ్రామాల్లో సీఎస్ఐ, మోతె, పచ్చలనడ్కుడ, వెంకటాపూర్‌లో జీసస్ లవ్స్ గాస్పల్, జాన్కంపేట్‌లో ఇండిపెండెంట్ బాప్టిస్టు చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. విద్యుద్దీపాలతో అలంకరించారు. వారం రోజుల నుంచి క్రైస్తవులు రాత్రిపూట జీసస్ జననంపై సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు.

వైభవంగా క్రిస్మస్ వేడుకలు

నందిపేట్: మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ రాజేశ్వర్, పాఠశాల డైరెక్టర్లు బండి రామాగౌడ్, మాధురి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గణిత దినోత్సవం

వేల్పూర్/ బోధన్/ నవీపేట: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని వేల్పూర్ మండలం పడగల్ హైస్కూలులో సోమవారం గణిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు గణితంపై పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంచందర్, టీచర్లు పెంట జలంధర్, శంకర్, నారాయణ, దాస్, సుమలత, శ్రీవాణి, పీడీ జక్కరాజేశ్వర్, రాజు పాల్గొన్నారు. బోధన్ పట్టణ కేంద్రంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ప్రతిభ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం బాలచంద్రం, ఉపాధ్యాయులు కృష్ణ, నగేశ్‌బాబు, ఫర్జానాబాను, కై రాన్, కిషన్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. నవీపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రసూత్రాల అంకెలకు అనుగుణంగా విద్యార్థులు ప్రదర్శన చేశారు.

నిజాం షుగర్స్ చరిత్రలో లేఆఫ్ చీకటి రోజు

బోధన్: నిజాం షుగర్స్ చారిత్రిక ప్రస్థానంలో లేఆఫ్ చీకటి రోజుగా మిగిలిందని బోధన్ నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్ కార్మిక నాయకులు అన్నారు. ఫ్యాక్టరీ లేఆఫ్‌కు సోమవారం నాటికి తొమ్మిదేళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని ఫ్యాక్టరీ ప్రధాన గేటు ఎదుట నల్లబ్యాడ్జిలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. నాయకులు ఉపేందర్, బాలకృష్ణ, రవి శంకర్‌గౌడ్, శ్రీనివాస్, శ్రీధర్, బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



మాణిక్‌బండార్‌లో..

ఆర్మూర్‌టౌన్ / మాక్లూర్/ వేల్పూర్: ఆర్మూర్ పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్‌షేక్‌మున్ను, చిన్నారెడ్డి, ఆకుల రాము, ఇట్టడి నర్సారెడ్డి, ఇంతియాజ్, సాల ప్రసాద్, కొంతం మురళి తదితరులు పాల్గొన్నారు. మాక్లూర్ మండలంలోని మాణిక్‌బండార్, కొత్తపల్లి, మాక్లూర్ గ్రామాల్లో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాశ్, నాయకులు సోమవారం అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు జి పురుషోత్తం, ఎస్ వెంకటేశ్వర్‌రావు, భరత్, టీఎస్‌రెడ్డి, కె పోతాజీ, విఠల్, రాంబాబు, పోశెట్టి, బాబీ, కిరణ్, స్వామి, సికిందర్, భాష పాల్గొన్నారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో తొమ్మిదిమంది బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో టక్కర్ గంగాధర్, గట్టువుతల నర్సారెడ్డి, మోహన్, నాయకులు పాల్గొన్నారు.

అన్ని మతాలను గౌరవించాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



నందిపేటలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

నందిపేట్: మతం ఏదైనా మానవత్వాన్ని పెంపొందించి అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే ప్రపంచశాంతి నెలకొంటుందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు. నందిపేట మండల కేంద్రంలోని జూడా చర్చిలో ఆర్మూర్ ఆర్డీవో రాజారెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, చర్చి పెద్దలతో కలిసి క్రిస్మస్ కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. మతాలు వేరైనా మనమంతా ఒక్కటేనని, ముందుగా మనమంతా భారతీయులమని ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి అన్నారు. అన్ని మతాల స్వేచ్ఛ ఒక్క భారత్‌లోనే ఉందన్నారు. బైబిల్ చెప్పినట్లుగా పరమతాలను గౌరవించాలని సూచించారు. అనంతరం క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నందిపేట మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, నందిపేట, డొంకేశ్వర్, ఆలూర్ తహసీల్దార్లు ఆనంద్‌కుమార్, నరేశ్, రమేశ్, డిప్యూటీ తహసీల్దార్లు వసంతరావు, పద్మలత, ఆర్ఐలు దశరథ్, జూడాచర్చి పాస్టర్ జాషువా, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

108 సేవలను వినియోగించుకోవాలి

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి

పెర్కిట్: ఆలూర్ మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రానికి మంజూరైన 108 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్, ఆర్ఐ రఫీక్, ముక్కెర విజయ్, కొత్తూరు గిరీశ్, బార్ల ముత్యం, 108 సిబ్బంది రూపేశ్, నాయకులు నవనీత్, మల్లేశ్, నడిసరం మల్లయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

డొంకేశ్వర్: రాష్ట్ర ఓబీసీ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్‌ను ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. కంటి సమస్యతో బాధపడుతున్న గంగాధర్‌కు ఇటీవల శస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మారంపల్లిలో గంగాధర్‌ను పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ మండల అధ్యక్షుడు పోతుగంటి సురేందర్, నాయకులు ఉన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

నందిపేట్: మండల కేంద్రంలోని రామనగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేశారు. మాజీ ఎంపీటీసీ ఎలిగేటి రాజు, గాండ్ల నర్సాగౌడ్, నాగసురేష్, లింగారెడ్డి, రమణారెడ్డి, చింత శ్రీనివాస్, హన్మాండ్లు, చేపూరి నారాయణ, మంద సాయన్న, మహిళలు పాల్గొన్నారు.

మత సామరస్యం కోసం కృషి చేస్తున్నాం



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి



మామిడిపల్లిలో కేక్ కట్ చేస్తున్న వినయ్‌రెడ్డి

మోర్తాడ్/ ఆర్మూర్‌టౌన్: రాష్ట్రంలో మత సామరస్యం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సహకార సంఘాల అసోసియేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. భీమ్‌గల్‌లో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో సాయాగౌడ్, ముత్యం రెడ్డి, పాలెపు నర్సయ్య, నర్సారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, స్వామి, ముత్యంరెడ్డి, నాగేంద్రబాబు, గంగాప్రసాద్, చరణ్‌గౌడ్, ఆత్మారాం, భూమారెడ్డి, చర్చి ఫాదర్లు పాల్గొన్నారు.

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పాస్టర్స్ భవన్‌లో సోమవారం ఆర్మూర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాశ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి హాజరై కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో సాయిబాబా గౌడ్, మున్నబాయ్, కౌన్సిలర్లు, నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

బాల్కొండ: ముప్కాల్ మండల శివారులోని శివసాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయి పారాయణం చేపట్టారు.

వైభవంగా అయ్యప్ప ఆరట్టు

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలో అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆరట్టు మహోత్సవాన్ని ఏసీపీ శ్రీనివాస్ ప్రారంభించారు. స్వాములు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వర మహరాజ్ ఆధ్వర్యంలో ఉత్స విగ్రహాలకు పల్లకీ సేవ నిర్వహించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – ముఫాసా(తెలుగు)-11.00 1.50 4.40 7.30; యుఐ(తెలుగు)-10.20

స్క్రీన్-2 – పుష్ప-2(తెలుగు)-10.00 2.05 6.10 10.15

స్క్రీన్-3 – బచ్చల మల్లి(తెలుగు)-10.05 1.05 7.00 10.00; యుఐ(తెలుగు) -4.05

స్క్రీన్-4 విడుదల పార్ట్-2(తెలుగు)-11.25 7.05 10.40; పుష్ప-2(తెలుగు) -3.00

స్క్రీన్-1 బచ్చల మల్లి (తెలుగు)-10.20; విడుదల పార్ట్-2(తెలుగు)-1.10; యుఐ(తెలుగు)-4.25,10.35; పుష్ప-2(తెలుగు)-7.00

స్క్రీన్-2 విడుదల పార్ట్-2(తెలుగు)-10.10,7.35; యుఐ(తెలుగు)-1.20; పుష్ప-2(తెలుగు)-4.00; ముఫాసా(తెలుగు)3డీ-10.30

స్క్రీన్-3 ముఫాసా(తెలుగు)3డీ-11.00, 5.00,7.35; పుష్ప-2(తెలుగు)-1.10,10.00



పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 పుష్ప-2(తెలుగు)-10.00,2.05,6.10; ముఫాసా(3డీ ఇంగ్లిష్)-10.15

స్క్రీన్-2 ముఫాసా(3డీ తెలుగు)-10.10, 1.00,7.55; పుష్ప-2 (హిందీ)-3.50,10.45

స్క్రీన్-3 విడుదల పార్ట్-2(తెలుగు)-10.00; బచ్చల మల్లి(తెలుగు)-1.35,10.30; యుఐ(తెలుగు)-4.35

స్క్రీన్ -4 బచ్చల మల్లి(తెలుగు)-10.25; యుఐ(తెలుగు)-1.25, 7.55; విడుదల పార్ట్-2(తెలుగు)- 4.20,10.50

లలితామహల్ యుఐ(తెలుగు)-11.15 2.15; విడుదల పార్ట్-2(తెలుగు)-6.15,9.15

దేవి బచ్చల మల్లి తెలుగు)

నటరాజ్ విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15,2.15; ముఫాసా(తెలుగు)- 6.15,9.15

విజయ్ పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	72,982		

– నిజామాబాద్ బిజినెస్